# అతీతుడు

## టి. శ్రీవల్లీరాధిక

**ఈ విషయం మాధవ్‌తో చెప్పేదాకా ఆమె మనసు మనసులో లేదు. ఎంతో ఆలోచించి, ఎన్నో రకాలుగా రిహార్సల్స్ చేసి, ఆ రాత్రి మాధవ్ చెవిన వేసింది ఆ విషయం. కోపం తెచ్చుకొంటాడేమో అని భయపడి ...**

'నాన్నా!' కొడుకు పిలుపుకు ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు రఘురామయ్య. ఆమడ దూరంలో నిలుచున్న మాధవ్‌ని చూసి ఆయన హృదయం బాధగా మూల్గింది

'ఇదివరకు ఏం చెప్పాలన్నా మంచం మీద కూర్చుని. తన చేయి పట్టుకుని చెప్పేవాడు' నిట్టూర్పు వణచుకొని కొడుకువైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

''ఈ రోజు మేమంతా రాజ్యం వాళ్ళింటి కెళ్తున్నాం భోజనానికి. మీరూ వస్తున్నారా?'' అడిగాడు మాధవ్.

''నాకు వేరే వంట చేసిందా కోడలు!'' గొంతు పెగుల్చుకొని అడిగాడు ఆయన.

''చేయమంటే చేస్తుంది'' ఎంత మామూలుగా చెప్పాలని ప్రయత్నించినా చిరాకు ధ్వనించిందతని కంఠంలో. అంతసేపు అక్కడ నిలబడడమే ఎంతో విసుగ్గా వుందతనికి.

అంతా సిద్ధమై, ఇక చెప్పుల్లో కాళ్ళు దూర్చడమే తరువాయి అన్నట్లు నిలుచున్న కోడల్నోసారి చూసి చెప్పాడు రఘురామయ్య •''వద్దులే. మీరు వెళ్ళండి'' అని.

ఆ మాట కోసమే ఎదురుచూస్తున్న లక్ష్మి స్థిమితపడింది. 'రక్షించాడు, ఇపుడు మళ్ళీ వంటా, గింటా అంటే చచ్చేదాన్ని' అనుకుంటూ.

రెండ్నిమిషాల్లో బయటికి వెళ్ళిపోయిన కొడుకునీ, కోడల్నీ, పిల్లల్నీ చూసి నిట్టూర్చాడు రఘురామయ్య. తను లేకుండా వాళ్ళలా వెళ్ళిపోతారని ఆయన కనీసం వూహించలేదు. అందరితో కలిసి ఆ రోజు పెద్దకూతురింట్లో గడపాలని ఆయన ఎంతగానో అనుకున్నాడు. కానీ కనీసం తనకు వంట కూడా చేయకుండా వెళ్ళిపోయిన వాళ్ళని చూస్తే ఆయనకు కోపం రాలేదు. విపరీతమైన బాధ కలిగింది.

ఆయనకి మాధవ్ తరువాత ఇద్దరు ఆడపిల్లలు. రాజ్యం, సునీత. వాళ్ళని ఆయన ఏ తండ్రీ పెంచనంత గారాబంగా పెంచాడు. తమకు తల్లి లేదన్న బాధో మరో కష్టమో తెలిసే పరిస్థితి వాళ్ళకెపుడూ రాలేదు. వాళ్ళకీ తండ్రంటే ఎంతో గౌరవం మొన్నటి దాకా.

కానీ – ఇపుడు – ఆ ప్రేమంతా పోయి, కనీసం ఆయన ఎదురుగా నిలబడాలన్నా విసుగేవాళ్ళకి.

ఎందుకనంటే... (?)

మాధవ్ వాళ్ళని రాజ్యం, గోపాలం సాదరంగా ఆహ్వానించారు. అప్పటికే సునీత, సుధీర్ కూడా వచ్చేశారు. ఆ అన్నాచెల్లెళ్ళ మధ్య అభిమానం, ఆప్యాయత ఎక్కువ. అది వాళ్ళకి పెళ్ళిళ్ళయ్యాక ఇంకాస్త పెరిగిందే కానీ తరగలేదు. తరచు సెలవురోజుల్లో ఇలా కలుసుకొని సరదాగా గడపడం వాళ్ళ కలవాటు.

''నాన్న రాలేదా!'' అడిగింది సునీత.

''రానన్నారు. నేనూ బలవంతం చేయలేదు'' చెప్పాడు మాధవ్.

అది విని ''వంట చేసి వచ్చావా! మరి'' అంది రాజ్యం, లక్ష్మితో.

''అక్కర్లేదుట. 'ఆవిడ' వుందిగా. పెడుతుందేమో మన వంటలూ, మన ప్రేమలూ సహించడం మానేసి చాలా రోజులయిందిలే'' నిరసనగా చెప్పింది లక్ష్మి.

''అంతేలే వదినా! పట్టించుకోకుండా వదిలేయడమే నయం. ఆయన ఏవీ పట్టించుకోకుండా, నీతీ, జాతీ వదిలేసి ఈ వయసులో ఇలాంటి పనులు చేస్తున్నపుడు మనం మాత్రం పట్టుకు ప్రాకులాడడం దేనికి'' నిట్టూర్చింది రాజ్యం.

''అసలు నాన్నగారు ఇలా ఎందుకు చేస్తున్నారో! ఎపుడయినా అనుకొన్నామా! మనం, నాన్నగారు ఇలా ప్రవర్తిస్తారని'' బాధగా అంది సునీత.

''అదేనే! అసలు ఆలోచిస్తే, నాకూ ఎంత ఆశ్చర్యంగా వుంటుందో! ఎట్లా వుండేవారు నాన్నగారు! ఎంత ఠీవిగా, ఎంత నిగ్రహంగా, అందర్లో ఎంత గౌరవం! ఆయన గురించి ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ ఒక్క చెడ్డ మాట వినబడేది కాదు ఎవరి నోటా, అలాంటిది ఇపుడు'' నిస్పృహగా అన్నాడు మాధవ్.

తండ్రి రిటైర్ అవగానే, ఆయనకు వచ్చే డబ్బుతో ఏదన్నా వ్యాపారం చేయాలని, ఇల్లు కట్టుకోవాలని ఏవేవో అనుకున్నాడు మాధవ్. కానీ ఆ డబ్బు ఒక్క పైసా కూడా కొడుక్కి ఇవ్వలేదు రఘురామయ్య.

ఆయన రిటైర్ అవగానే క్వార్టర్ ఖాళీచేసి వేరే ఇంట్లోకి మారారు అంతా. అప్పటి నుండీ ప్రారంభమయింది కథ. ఆ ఇంటిగలావిడకి ఒక్కతే కూతురు. భర్త లేదు. కూతురుకి పాతికేళ్ళుంటాయేమో. అంతే. అరవైఏళ్ళ రఘురామయ్య ఎవరూ వూహించని విధంగా, డబ్బంతా ఆ అమ్మాయి కోసం ఖర్చు పెడుతున్నాడు.

మొదట్లో ఆ డబ్బు ఆయనేం చేశాడో ఎవరికీ అర్థం కాలేదు. ఒకరోజు చీరలమ్మే వాడొచ్చాడు. ఆ అమ్మాయి అన్ని చీరలూ తీయించి, చూసి, చివరికి 'డబ్బుల్లేవు వద్దంది'.

వాకిట్లో కూర్చున్న రఘురామయ్య వెంటనే డబ్బులు తీసి ''నేనిస్తాను కొనుక్కో'' అన్నాడు. అంతే ఆ అమ్మాయి నాలుగు చీరలు కొనుక్కుంది.

ఇదంతా చూసిన లక్ష్మికి మతిపోయింది. అంతకుముందు రోజు చీర కొనిపెట్టమని అడిగింది ఆమె కూడా మాధవ్‌ని. తన దగ్గర డబ్బులేక, తండ్రి నడగడానికి, మొహమాటపడి వూరుకున్నాడు మాధవ్.

తమ వాదనంతా విని కూడా ముసలాయన తనని కొనుక్కోమనకపోతే పోనీ, కానీ పరాయిపిల్ల ఆ అమ్మాయి కివ్వడం ఏమిటో అర్థం కాలేదు ఆమెకి.

'ఈయనకి డబ్బు మీద ఇంత కాపీనం ఏమిటి! ఇలా బయటందరికీ అప్పులిచ్చి, వడ్డీలు తీసుకొని దాచుకొంటాడు కాబోలు' అనుకుంది లక్ష్మి.

కానీ ఎన్నాళ్ళయినా ఆ అమ్మాయి డబ్బులు తిరిగిచ్చినట్లు కనబడకపోవడంతో ఇంకా ఆశ్చర్యపోయింది లక్ష్మి.

''ఆ అమ్మాయికి అంత వుదారంగా, వూరికే ఇచ్చినవాడు, తమ వాదనంతా విని కూడా పట్టించుకోకపోవడమేమిటి! అసలు ఆ రోజు మామగారు వినాలనే తను పెద్దగా వాదన వేసుకొంది. ఆయన దగ్గరి డబ్బు బయటికెలా తీయించాలో అర్థంకాక, తామిద్దరూ వాదించుకుంటుంటే అది చూసి అయినా ఇస్తాడేమో అనుకుంది. కానీ ఇదేమిటి!'' వళ్ళు మండిపోయింది లక్ష్మికి.

ఒకరోజు ప్రొద్దున్నే కొడుకుతో అన్నాడు రఘురామయ్య 'నేనివాళ వూరికి వెళ్తున్నానురా! రెండ్రోజుల్లో వస్తాను' అని.

ఆయనకి తను పుట్టి పెరిగిన పల్లెటూరికి అపుడపుడూ వెళ్ళి రావడం అలవాటు. రెండ్నెల్లకోసారైనా వెళ్ళి అక్కడ రెండ్రోజులుండి వస్తుంటాడు.

అలాగే వెళ్తున్నాడనుకొన్న లక్ష్మి ఆ రోజు సాయంత్రం కూతురి మాటలు విని ఆశ్చర్యపోయింది.

సుమన అడిగింది స్కూల్ నుండి రాగానే ''అమ్మా! తాతయ్య, ప్రక్కింటి ఆంటీ ఎక్కడికి




వెళ్తున్నారు?" అని.

"ప్రక్కింటి ఆంటీ వెళ్లడం ఏమిటి! తాతయ్య ఒక్కరే వూరికి వెళ్ళారు" చెప్పింది లక్ష్మి.

సుమన చెప్పింది గట్టిగా. "ఏం కాదు. నే చూశాను. ఇద్దరూ రిక్షాలో వెళ్తున్నారు. ఆంటీ కూడా బ్రీఫ్‌కేస్ పెట్టుకొని వుంది"

నివ్వెరపోయింది లక్ష్మి. అంతవరకూ ఆయన ఆ అమ్మాయికి డబ్బులిచ్చినా, కబుర్లు చెప్పినా కొత్తగా పిసినారితనమొచ్చిందనీ, ముసలితనమొచ్చేసరికి ఇంట్లో వాళ్ళు పనికి రాకుండా పోయే చాదస్తం వచ్చిందనీ, తిట్టుకుంది గానీ మరోరకంగా, మరోరకంగా వూహించలేదు.

ఇపుడు ఆ అమ్మాయితో కలిసి వూరికి వెళ్ళడమంటే, దాన్నెలా తీసుకోవాలో లక్ష్మికి అర్థం కాలేదు. ఆ విషయం మాధవ్‌కి చెప్పవచ్చో, చెప్పకూడదో కూడా ఆమెకి అర్థం కాలేదు.

తండ్రంటే మాధవ్‌కి ఎంత గౌరవమో, ఎంత ప్రేమో తనికి తెలియనిది కాదు. ఇపుడు ఈ

విషయాన్ని అతనితో చెప్తే అతను నమ్ముతాడా! ఎదురు తననే తిడతాడా!

"ఆ అమ్మాయి కూడా వూరికి వెళ్తుందేమో. ఇద్దరూ కలిసి ఒకే రిక్షాలో స్టేషన్ వరకూ వెళ్ళారేమో. తప్పేముంది!" అంటే.

కానీ లక్ష్మికెందుకో అలా అనుకో బుద్ధికాలేదు. ఆ అమ్మాయితో మాట్లాడేటపుడు, ఆ అమ్మాయి ఏమైనా చేసి ఇస్తే తినేటపుడు అసహజంగా కనిపించే ఆయన చూపులకేరో అర్థం తెలిసినట్లుగా వుందామెకు. ఆ అమ్మాయికీ, మామగారికీ సంబంధం వుండడమే నిజమని నిర్ణయించేసిందామె మనసు.

ఆ నిర్ణయానికి రాగానే ఆమె మనసంతా ఆయనపై విపరీతమైన అసహ్యం అలముకొంది. తన కూతురి వయసు పిల్లతో ఆయన ఆ విధంగా తిరగడం ఆమె జీర్ణించుకోలేకపోయింది. ప్రస్ఫుటంగా తెలియచేయకపోయినా అప్పటిదాకా ఆమెకీ మామగారిపై ఎంతో గౌరవముండేది.

లీవిగా ఉంటే ఆయన విగ్రహం 'అమ్మా! తల్లీ!' అంటూ ప్రేమగా పిలిచే ఆయన మాటలూ, ఆమెకు మామగారిపై ఎనలేని గౌరవాన్ని కలిగించాయి. ఇపుడు అదంతా సమూలంగా నాశనమయి, ఆ స్థానంలో విపరీతమైన ఏవగింపు కలిగింది.

ఈ విషయం మాధవ్‌తో చెప్పేదాకా ఆమె మనసు మనసులో లేదు. ఎంతో ఆలోచించి, ఎన్నో రకాలుగా రిహార్సల్స్ చేసి, ఆ రాత్రి మాధవ్ చెవిన వేసింది ఆ విషయం. తిడతాడేమో, కోపం తెచ్చుకొంటాడేమో అని భయపడిన లక్ష్మి భర్త అలాంటివేమీ చేయకపోవడంతో స్థిమితపడింది.

అంతా విని మెల్లగా అడిగాడు మాధవ్ "నువు పొరపాటు పడలేదుగా లక్ష్మీ!" అని.

భర్త ధోరణితో ధైర్యం వచ్చిన లక్ష్మి గట్టిగా చెప్పింది.

"ఇంకా నయం. ఆ మాత్రం తెలీదూ నాకు! నాకు ఎపుడో అనుమానం వచ్చింది గానీ, ఆయన మీద గౌరవంతో అలా అనుకోలేకపోయాను. ఆయన అలవాట్లన్నీ ఇలాంటివే అయుంటాయ్. మనకు తెలిసేటట్లు చేయరు గాబట్టే మనం అంత గౌరవిస్తున్నాం..."

"సర్లే పడుకో!" ఇక వినలేనట్లుగా కట్‌చేసి పడుకున్నాడు మాధవ్.

మాధవ్ అంత ఆశ్చర్యపడకపోవడానికీ, కోపం తెచ్చుకోకపోవడానికీ కారణం వుంది. ఆ రోజే అతని ఫ్రెండ్ రాజేష్ వచ్చాడతని దగ్గరికి.

వచ్చిన కాసేపటికి మెల్లగా చెప్పాడు రాజేష్, సంకోచిస్తూ.

"నిన్న మీ నాన్నగార్ని సినిమా థియేటర్లో చూశానోయ్" అని.

"అవునా!" నవ్వుతూ అన్నాడు మాధవ్ "సినిమాకొచ్చారా! నాన్నగారు నిన్న, నాతో చెప్పలేదే, నువ్వు కనిపించావని కూడా అనలేదు"

తలవంచుకొని చెప్పాడు రాజేష్ "నాకు తెలుసు. చెప్పరని. నీకెలా చెప్పాలో నాకు తెలియడంలేదు. మీ నాన్నగారంటే నీకెంత గౌరవమో నాకు తెల్సు. కానీ చెప్పకుండా వుండలేకపోతున్నాను"

అయోమయంగా చూస్తున్న మాధవ్‌నోసారి చూసి కొనసాగించాడు రాజేష్.

"నిన్న మీ నాన్నగారూ ఒక్కరూ రాలేదు. వెంట మరో అమ్మాయి కూడా వుంది. చిన్న అమ్మాయిలానే వుంది. పాతికేళ్ళుంటాయేమో. నాకెందుకో వారి సంబంధాన్ని సహజంగా తీసుకోవాలనిపించలేదు. పైగా నన్ను చూడగానే మీ నాన్నగారు ఆ అమ్మాయి చేయి పట్టుకొని గబగబా ఇంకోవైపు వెళ్ళారు. ఆయనకిష్టం లేదని గ్రహించి, నేనూ ఆయన్ని చూడనట్లుగా నటించాను"

"నువ్వు సరిగా చూశావా!" గొంతు తడారిపోతుంటే అడిగాడు మాధవ్.


"భలేవాడివి మాధవ్. మీ నాన్నగార్ని గుర్తుపట్టలేనా! నేను. అలా అనుకోవడానికి నేను కూడా చాలా బాధపడ్డాను. ఆయనంటే నాకూ చాలా గౌరవమే. కానీ వాళ్ళిద్దర్నీ ఓ పది నిముషాలు సరిగా గమనించినా చాలు అర్థమయిపోతుంది ఎవరికైనా వాళ్ళ మధ్య వున్న సంబంధమెలాంటిదో"

ఆ మాటలు విన్నప్పటి నుండీ మాధవ్ మనసంతా అయోమయంగా వుంది. ఇపుడు లక్ష్మి చెప్పిన మాటలు వినగానే అది ఇంకా ఎక్కువయింది. తనకెంతో నమ్మకమైన స్నేహితుడు, ప్రాణంలో ప్రాణంగా మసిలే భార్య, చెప్పినా అతను ఆ విషయం నమ్మలేకపోతున్నాడు. "వాళ్ళిద్దరూ పొరపాటు పడి వుండవచ్చు కదా!" అనుకుంటున్నాడు.

అతనికి తండ్రి అంటే వున్న నమ్మకం, గౌరవం సామాన్యమైనవి కావు.

చిన్నప్పటి నుండీ తండ్రి తమని పెంచిన తీరు, ఆ తండ్రి బిడ్డలుగా తాము అందర్లో పొందిన ఆదరణ అతను మరచిపోలేదు.

అతనికి తెలిసినంతవరకూ తండ్రంటే అందరికీ అమితమైన గౌరవం. ఆఫీస్‌లో గానీ, బంధువుల్లోగానీ,



ఏమౌతుంది

"అమ్మాయిని ఏం చేస్తే అమ్మ అవుతుందో చెప్పు" అడిగాడు ప్రేయసిని.

"ఛీ పో" చెప్పింది.

"ఎందుకంత సిగ్గుపడ్తావ్?" 'అమ్మాయి'లో 'యి' తీసి 'మా'కు దీర్ఘం తీసేస్తే 'అమ్మ' అవుతుంది' కొంటెగా నవ్వి చెప్పాడు మురళి.


—ఎన్.ఎస్.ఆర్ (పొన్నూరు)



అర్జున్ సరదా

పుట్టిన రోజు పండగలను కొందదు హీరోలు అతి నిరాడంబరంగాను, మరికొందరేమో పేదలకు అన్నదానం, రోగులకు మందులు, పళ్ళు పంచడం లాంటివి చేస్తే తమిళ, తెలుగు చిత్రాల యాక్షన్ హీరో అర్జున్ తన బర్త్‌డేని వింతగా జరుపుకుంటారు. పుట్టిన రోజు రాత్రి స్నేహితులు, తన చిత్రాలకు పని చేసే సాంకేతిక నిపుణులను మందులో ముంచేసి తాను మాత్రం మందుకొట్టకుండా, స్నేహితులు మత్తులో మాట్లాడే మాటలను రికార్డు చేస్తాడు. తెల్లవారి మళ్ళీ వాళ్ళందరినీ పిలిచి రాత్రి వాగుడంతా వారికి వినిపించి ఆనందిస్తుంటాడు అర్జున్.

వెంకటరావు





అలవాటు

"మా ఆయనకి మధ్య లేచిందగ్గర్నుంచి పడుకోబోయే దాకా గోళ్ల కొరకటం అలవాటైందొదినా..."

"మా ఆయనక్కూడా ఇదే అయితే డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లా. ఇప్పుడు మచ్చుకైనా లేదు..."

"ఏ డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లావ్?"

"పంటి డాక్టర్ దగ్గరికి. మొత్తం పళ్లన్నీ వూడపీకించేశా"

—ఎస్.ఎస్.ఆర్ (పొన్నూరు)

చుట్టుపక్కలగానీ, అందరూ ఆయన్ని అభిమానించేవారు.

అందుకే అతను నమ్మలేకపోయాడు సులభంగా. అయితే చాలా త్వరలోనే నమ్మవలసి వచ్చింది అతను కూడా.

రెండోరోజు సాయంత్రం రఘురామయ్య వచ్చాడు. ఆయన వచ్చిన కాసేపటికి ఆ అమ్మాయి కూడా వచ్చింది.

ఆ రోజు రాత్రి మామూలుగానే భోజనం చేసి వరండాలో పడుకున్నాడు రఘురామయ్య. అందరూ నిద్రపోయినా, మాధవ్‌కి నిద్ర రాలేదు.

నిజానికి ఆ రెండ్రోజుల నుండీ అతనికి నిద్ర లేదు. ఆకలి లేదు. ఆ విషయం అబద్ధం అని తేల్చుకొనే దాకా అతనికి ఏమీ తోచదు. కానీ అది ఎలా తేల్చుకోవాలో అతనికి అర్థంకావడంలేదు.

అసహనంగా పక్కమీద దొర్లుతున్న మాధవ్‌కి చిన్న మాటలు వినిపించాయి. అతను గబగబా లేచి వెనుకవైపు తలుపు తీసుకొని అటు నుండి తిరిగి ముందువైపుకు వచ్చాడు.

అక్కడి దృశ్యం చూసి ఓ అగ్నిపర్వతం గుండెల మీద పడినట్లుగా ఫీలయ్యాడు మాధవ్. తండ్రి మంచంపై ఆమె. తండ్రి చేతుల్లో ఆమె. తండ్రి గుండెలపై ఆమె.

అది చూశాక కూడా ఇంకా తండ్రిని గౌరవించలేకపోయాడు మాధవ్. ఇక ఆ తర్వాత ఆ విషయం అంతా పాకింది లక్ష్మి పుణ్యమా అని. కూతుర్లూ, అల్లుళ్ళూ,

# ఆంధ్రభూమి

సచిత్రవారపత్రిక

## ప్రేమే నేరమా?

## కామెంట్ ప్లీజ్...

- తరతరాలుగా 'ప్రేమే నేరమా' అని అడుగుతుంటే జవాబు దొరకడంలేదు.
- ఫాస్ట్‌ఫార్వర్డ్ రచయిత్రి యద్దనపూడి ఉషారాణి ఎ డిఫరెంట్ లవ్‌స్టోరీ సీరియల్‌ని పురస్కరించుకుని ఇప్పుడు పాఠకుల్ని అడుగుతున్నాం. 'ప్రేమే నేరమా?' అని. ట్వంటీఫస్ట్ సెంచరీలో కూడా ప్రేమే నేరమైతే అంతకంటే ఘోరం మరొకటి వుండదు!
- అందుకే కార్డుమీద ఒక్క ముక్కలో మీ కామెంట్ చెప్పండి 'ప్రేమే నేరమా?'
- మీ పూర్తి అడ్రసుతో కార్డులు
- 'ప్రేమే నేరమా?' ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్రవారపత్రిక, 36, సరోజినీదేవిరోడ్, సికిందరాబాద్—3కి రాయండి. పబ్లిష్ అయిన కామెంట్స్‌కి గిఫ్ట్‌గా మీకు ఫాస్ట్‌ఫార్వర్డ్ రచయిత్రి ఆటోగ్రాఫ్ లభిస్తుంది.

—ఎడిటర్

– బంధువులూ అందర్కీ అందర్కీ తెలిసింది కూతుర్లిద్దరూ తండ్రిని గమనించి, నిజమేనని తెలుసుకొన్నాక ఆయనతో మాట్లాడటం మానేశారు.

ఆయన మొహం చూడటం ఇష్టంలేక వాళ్ళింటికి రావడమే మానేశారు. లక్ష్మి, మాధవ్‌లే వెళ్తుంటారు అపుడపుడు వాళ్ళ ఇళ్ళకి.

* * *

రాత్రిపూట భోజనాలు కూడా చేసి ఇంటికి రాగానే, తండ్రి పడుకొని వున్న తీరు చూసి మాధవ్‌కి కొంచెం బాధ వేసింది. ఆయన ప్రొద్దున్నుంచీ ఏమీ తినలేదని చూడగానే అర్థమయింది. కాని తన బాధ బయటపడనీయకుండా లోపలికెళ్ళిపోయాడు.

ఆయన భోజనం గురించి ఎవరూ ఆలోచించలేదు. "ఆకలేస్తే ఆ అమ్మాయి నడిగి పెట్టించుకొంటాడ్లే" అంది లక్ష్మి.

నిద్ర కుపక్రమించబోతున్న మాధవ్ టేబిల్ మీద ఏదో కాగితం వుండడం చూసి యధాలాపంగా చేతిలోకి తీసుకొన్నాడు.

తనని సంబోధిస్తూ, తండ్రి చేతి వ్రాతతో వున్న ఆ వుత్తరం చూడగానే అతనికి అది అపుడే వ్రాసినదని అర్థమయింది. 'దేన్ని గురించి వ్రాశాడా!' అన్న ఆలోచనతో, 'దాన్ని గురించి వ్రాయగలిగాడా!' అన్న ఆశ్చర్యంతో చదివాడు దానిని మాధవ్.

"నాన్నా మధూ!

ఎంత బాగా సాధిస్తున్నార్రా! నన్ను. భేష్. చాలా బాగా హింసిస్తున్నారు. కానీ ఒకటే అర్థం కావట్లేదురా. ఎందుకు హింసిస్తున్నారూ! అన్నది. నేనేం తప్పు చేశానూ! అన్నది.

ఒరేయ్! నాకు ఇరవై ఏడేళ్ళురా మీ అమ్మ పోయినపుడు. అప్పటి నుండీ నేనేనాడూ బాధ్యతారహితంగా ప్రవర్తించలేదు. ఏ స్త్రీని కన్నెత్తి చూడలేదు. మీరు అన్యాయమయిపోతారేమో అని మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు.

ఏ వ్యసనాలు లేవు. ఎంత కష్టపడినా, ఎంత సంపాదించినా అంతా మీ కోసమే. ఒరేయ్! అదంతా నా గొప్పతనమని చెప్పుకోవడంలేదు. నాకు తెలుసు. అదంతా నా బాధ్యత.

కానీ, నేనూ మహానుభావుడ్నేమీ కాదు. బాధ్యత కోసం, నాలో చెలరేగే కోరికలు చంపుకోగల శక్తివంతుడ్ని కాను.

కాకపోతే... కాకపోతే కోరికలతో పాటు బాధ్యతల్నీ ప్రేమించగలిగిన వాణ్ణి కాబట్టి నా కోరికల్ని కొన్నాళ్ళు వాయిదా వేసుకొన్నాను.

మధూ! మీకన్నీ చేశాను. పెళ్ళిళ్ళూ, పేరంటాలూ, అన్నీ. ఇంకా, నేను రిటైర్ అయాక వచ్చే డబ్బు కూడా మీకే ఇవ్వాలని నేననుకోలేదురా!

నా బాధ్యతలన్నీ ఒక్కడ్నే మోసిన అలసటతో, వాటిని సక్రమంగా నెరవేర్చిన ఆనందంతో ఆ డబ్బు నా కోసం ఖర్చు పెట్టుకుందామనుకున్నాను.

నా డబ్బు కోసమే కావచ్చు. అయినా నన్నభిమానిస్తూ, నా కిష్టమైన పిండివంటలు చేసి పెడ్తూ, తెల్లవారుజామునే లేచి, పాలు రాగానే నాకు కాఫీ ఇచ్చి, నాకు తోచనపుడు నాతో చెస్ ఆడి, కబుర్లు చెప్పి, నాతో గడిపిన ఆ అమ్మాయి నాకానందాన్నే ఇచ్చింది.

కానీ నేనీ వయసులో ఆ పని చేయడం మీ కసహ్యం కలిగించింది. కానీ మధూ! వయసుకూ, కోరికలకూ సంబంధం ఏముందిరా!?

నువు పదేళ్ళయినా లేకుండానే సైకిల్ కావాలంటే నేను కొనలేదూ! పదమూడేళ్ళు వచ్చీ రాకముందే 'గొలుసు కావాలి నాన్నా' అని రాజ్యం అంటే కొని పెట్టలేదూ!

ఎంతో చదివి, పైకి వస్తుందనుకున్న సునీ పదహారేళ్ళకే ప్రేమించానంటే పెళ్ళి చేయలేదూ!

మరి... మరి నా అరవై ఏళ్ళ వయసులో నేను కాస్త అసహజమైన కోరిక కోరానని మీరంతా ఎందుకురా నన్నింత సాధిస్తున్నారు! నాతో మాట్లాడండిరా. నేనా సుఖం కోసం మీ అందర్నీ వదులుకోవాలని, నాకేదో ఒకటే ప్రాప్తమని అనుకోలేదు. మీరు నన్ను అర్థం చేసుకుంటారనుకొన్నాను. అది నా తప్పు కాదుగా!

—నాన్న

మాధవ్ నిశ్చేష్టుడయాడు. తండ్రి ఆ పని చేస్తాడా! చేయడా! అని మాత్రమే ఆలోచించిన మాధవ్ 'చేసినా తప్పేమిటి!' అన్న తండ్రి వాదన ఖండించలేకపోతున్నాడు. నిజమే. తప్పేముంది! తమకేం బాధ కల్గింది? – ఆ పనివల్ల. ఆ ఆలోచన రాగానే తండ్రిని తామెంత క్షోభ పెట్టిందీ గుర్తు వచ్చి విపరీతమైన దుఃఖం కలిగింది మాధవ్‌కి.

కళ్ళనీళ్ళతో వరండాలో కొచ్చాడు. మెల్లగా, ప్రేమగా, గౌరవంగా తండ్రి దగ్గరకెళ్ళాడు మాధవ్. వణికే చేతులతో ఆయన చేతిని అందుకున్న మాధవ్ వులిక్కిపడ్డాడు.

చల్లగా తగిలిన ఆయన దేహం నిర్లిప్తంగా ఉంది అన్ని కోర్కెలకీ అతీతంగా.

*



గౌరవం


హుషారుగా వున్న కిషోర్‌ని అడిగాడు ఫ్రెండ్– "ఏంటి విశేషం?"

"ఏం లేదు. ఈ ఒక్కరోజు మావిడ నన్ను గౌరవించే రోజు..."

"మరి మిగతా రోజులు?"

"నేను మావిడ్ని గౌరవిస్తూంటా.."

—పి.వెంకట సుబ్బారాయుడు
(సికిందరాబాద్)






## ఎందుకీ గాప్

తన 55వ ఏట నటన నుండి రిటైర్ అవుతానని గతంలో అనేకసార్లు ప్రకటించిన హీరో శోభన్‌బాబు గత ఒకటిన్నర సంవత్సరంగా చిత్ర పరిశ్రమకు దూరంగా వున్నారు. సినిమాల నుండి శోభన్‌బాబు ఇక రిటైర్ అయినట్టే! అని చాలా మంది అనుకుంటున్న సమయంలో నిర్మాత డి.వి.ఎస్.రాజు 'దోషి–నిర్దోషి' చిత్రంతో తిరిగి రంగప్రవేశం చేసిన శోభన్‌బాబు కథలు నచ్చక చిత్రాలు ఒప్పుకోలేదు అనడంలో వాస్తవం లేదని, తాను అడిగే 'రెమ్యూనరేషన్' కు నిర్మాతలు భయపడడంతో ఇంతకాలం గేప్ వచ్చింది తప్ప మరో కారణం ఏమీ లేదు అంటున్నారు పరిశ్రమ వర్గాలవారు. నిజానిజాలు వారికే తెలియాలి!

—వెంకటరావు